ఈ వేళ నన్ను బ్రోవర... కృష్ణయ్య... ఈ వేళ నన్ను బ్రోవర... ॥ 2 ॥

అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య.. నా అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య.. ఈ వేళ నన్ను బ్రోవర...

అతి విరహముచే నీ సన్నిధి కోరితిర.. గతి నాకు నీవే గదర కృష్ణయ్య.. ॥ 2 ॥

చిన్న తనము నాడే చేరియున్నానురా... కన్న తండ్రివి నీవే కృష్ణయ్య.. ॥ 2 ॥

అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య.. నా అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య.. ఈ వేళ నన్ను బ్రోవర...

ఎన్ని విధంబుల సన్నుతించిన నావిన్నపము వినరావు కృష్ణయ్య.. ॥ 2 ॥

పక్షముతోడ నా పన్నములను దీర్చి.. రక్షింప వేమిరా... కృష్ణయ్య.. ॥ 2 ॥

అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య.. నా అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య.. ఈ వేళ నన్ను బ్రోవర...

కనకాంబరధర కామిత ఫలద నా మనవిని మరవకుర కృష్ణయ్య.. ॥ 2 ॥

రామ భద్రాచల శ్రీరామదాసుని ప్రేమతో బ్రోవర కృష్ణయ్య.. ॥ 2 ॥

అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య.. నా అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య..

ఈ వేళ నన్ను బ్రోవర... కృష్ణయ్య... ఈ వేళ నన్ను బ్రోవర...

అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య.. నా అన్న కృష్ణయ్య.. అన్న కృష్ణయ్య..

www.telugulyrics.org